RNI-TELTEL/2017/72695

30 జూలై 2023

శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :145

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఏపీలో వర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపు

**వర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయసుపై కీలక నిర్ణయం**

**62 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు పెంచిన ఏపీ ప్రభుత్వం**

**వర్సిటీల రిజిస్ట్రార్ లకు ఆదేశాలు**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయసుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయసును 62 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు పెంచింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని వర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు ఈ పెంపు నిర్ణయం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు వర్సిటీల రిజిస్ట్రార్ లకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయసును 60 ఉంచి 62 ఏళ్లకు పెంచగా, ఇప్పుడు దాన్ని 65 ఏళ్లకు పెంచారు.

## భద్రాచలానికి రూ. వెయ్యి కోట్ల హామీ ఏమైంది..?

**ఏడాది గడుస్తున్నా పైసా ఇచ్చింది లేదు**

**మళ్లీ అధికారంకోసం పాకులాట**

**మా పార్టీ అధికారంలోకి రాగానే భద్రాచలానికి, మున్నేరుకు ఆర్ సీ సీ వాల్స్ ఏర్పాటు చేయిస్తాం**

**కాంక్రీటు వాల్ కు, మట్టి గోడలకు తేడా మీకు తెలుసా...?**

**తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాట తప్పం.... మడం తిప్పం అని చెబుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం కలేనని, ఆ కలలన్ని కలలాగానే మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వివరాలు 2లో..

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంజయ్..

### కీలక నేతలకు పార్టీ పదవులు

**జనరల్ సెక్రటరీలుగా తరుణ్ చుగ్, బన్సల్ కొనసాగింపు**

**జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణ యాజ్ ఇట్ ఈజ్**

**13 మంది వైస్ ప్రెసిడెంట్లు, 8 మంది జనరల్ సెక్రటరీల అపాయింట్ మెంట్**

**ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

**ఎన్నికల దృష్ట్యా కీలక నేతలకు పార్టీ పదవులిచ్చిన బీజేపీ**

**తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మార్పులు, చేర్పులు**





**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ కుమార్ ను నియమించారు. ఇప్పటి వరకు ప్రధాన కార్యర్శులుగా కొనసాగుతున్న బీజేపీ తెలంగాణ ఇన్ చార్జులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్ ను కూడా జనరల్ సెక్రటరీలుగా కొనగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్ణయం తీసుకున్నారు. మరో కీలక నేత, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణను అదే పదవిలో కొనసాగిస్తున్నట్టు ఇవాళ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది. మొత్తం 13 ఉపాధ్యక్షులు, 8 మంది ప్రధాన కార్యర్శులను నియమిస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ఈ మార్పులకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన డాక్టర్ కే లక్ష్మణ్? ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయనకు ఇటీవలే రాజ్యసభ ఎంపీ పదవిని కేటాయించారు.

వివరాలు 2లో..

## సిద్ధరామయ్య సార్.. ఏదో ఒక మంత్రికి నన్ను పీఏ చేయండి

**నిధులు లేవంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**మంత్రులు స్పందించడం లేదని ఎమ్మెల్యేల లేఖలు**

**ఎమ్మెల్యేల ఇబ్బందులు తెలుసుకోవాలని మంత్రులకు సిద్ధరామయ్య మందలింపు**

వివరాలు 2లో..



### బాణసంచా గోడౌన్ లో భారీ పేలుడు..

## తమిళనాడులో 8 మంది మృతి



- మరో 20 మందికి పైగా గాయాలు
- పేలుడు ధాటికి కూలిన చుట్టుపక్కల ఇళ్లు
- వాటి శిథిలాల కింద మరింత మంది చిక్కుకున్నట్లు అనుమానాలు

వివరాలు 2లో..

## కేసీఆర్ కు పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు



**వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది**

**10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది**

**వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 25 లక్షల ఆర్థిక సాయం చేయాలి**

**కేంద్రం తక్షణమే వెయ్యి కోట్లు విడుదల చేయాలి**

**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

వివరాలు 2లో..



### త్వరలోనే భారత్ జోడో యాత్ర 2.0..

## కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!

**సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో రెండో విడత జోడో యాత్ర**

**పోర్‌బందర్ నుంచి అగర్తలా దాకా నడవనున్న రాహుల్ గాంధీ**

**ఐదు రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలే టార్గెట్**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికలే టార్గెట్ గా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'భారత్ జోడో యాత్ర' పేరుతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు పాదయాత్ర చేసిన ఆయన.. ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో 'యాత్ర 2.0' మొదలుకానుందని కాంగ్రెస్

వివరాలు 2లో..

### అమర్ నాథ్ యాత్రికులతో తిరిగొస్తున్న బస్సుకు ప్రమాదం..

## మహారాష్ట్రలో ఆరుగురి మృతి

- గాయాలతో ఆసుపత్రిలో చేరిన మరో 20 మంది
- శనివారం తెల్లవారుజామున బుల్దానా జిల్లా మల్కాపూర్ లో ఘోరం
- ఎదురెదురుగా ఢీ కొన్న రెండు బస్సులు

వివరాలు 2లో..






## బీజేపీలోకి సినీ నటి జయసుధ..?

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మాజీ ఎమ్మెల్యే**

**2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన జయసుధ**

**గతంలోనూ బీజేపీలో చేరికపై ఊహాగానాలు**

వివరాలు 2లో..

## తెలంగాణ తెచ్చుకుంది.. ఆంధ్రోళ్ల చెప్పులు మోసేందుకా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యవహార శైలిపై రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. సిద్దిపేట జిల్లా సీఎం కేసీఆర్ నియోజకవర్గం పరిధిలోని గజ్వేల్ లో ఈద్గా కాంప్లెక్స్–దుకాణ సముదాయం, గ్రేవ్ యార్డు, గజ్వేల్–సంగాపూర్ డబుల్ బెడ్ రూం కాలనీలో బస్తీ దవాఖానాను, శ్రీగిరిపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవనం, యాదవ, ఎస్సీ కుల సంఘాల భవన నిర్మాణాలకు

వివరాలు 2లో..

## రాహుల్ కు పెళ్లి చేద్దామా?

**అనే ప్రశ్నకు సోనియాగాంధీ సమాధానం ఇదే**

- గాంధీ కుటుంబాన్ని కలిసేందుకు వచ్చిన హర్యానా మహిళలు
- వారితో కలిసి భోజనం చేసిన సోనియా, రాహుల్, ప్రియాంక
- రాజీవ్ గాంధీ ప్రస్తావన వచ్చినప్పుడు భావోద్వేగానికి గురైన సోనియా

వివరాలు 2లో..



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
30 జూలై 2023
www.subhatelangana.in



# కేసీఆర్ కు పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు

వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, కేసీఆర్ కు పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు అని టీపీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
ముందస్తుగా వరదలపై సీఎం కేసీఆర్ సమీక్షలు చేయకుండా ప్రగతి భవన్ ను చిల్లర రాజకీయాలకు వేదికగా మార్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో వరదల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఓ వైపు భారీ వర్షాలతో జనం అతలాకుతలం అవుతుంటే ఒకరు ఫామ్ హౌస్ లో, మరొకరు విందులు వినోదాలలో మునిగి తేలుతున్నారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు రేవంత్ రెడ్డి.
"రాష్ట్రంలో ప్రభుత్వం చచ్చిపోయింది... సీఎం, మునిసిపల్ మంత్రి వరదల్లో కొట్టుకుపోయారు. రాష్ట్రంలో ప్రభుత్వం అన్నది ఉందా. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ భూమి మీద ఉన్నా లేనట్టేన. అందుకే వారు లేరని ఇప్పటికే ప్రజలు డిసైడ్ అయ్యారని సోమవారం ఆ ఇద్దరు తండ్రీ కొడుకులకు తద్దినం పెట్టాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు పిలుపునిస్తున్నా" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.
తొమ్మిదేళ్లుగా ప్రతీ ఏటా వరదలు రావడం, ప్రభుత్వం మరిచిపోవడం పరిపాటిగా మారిందని ప్రభుత్వ తీరును రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలుస్తోందన్నారు. 10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందనే అంచనాలు ఉన్నాయన్నారు. ఇసుక మేటలతో నిండిన వ్యవసాయ భూములకు రూ.20 వేలు అందించాలి అని డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. వరదల్లో నష్టపోయిన వారికి తాత్కాలిక నష్ట పరిహారంగా రూ.15 వేలు ఇవ్వాలి అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
శనివారం నాడు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉప్పల్, ఎల్బీ నగర్నియోజకవర్గాల్లో రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ముప్పు పై సమీక్షలు చేయకుండా కేసీఆర్ రాజకీయాలపై దృష్టి పెట్టారని విమర్శించారు.
రాష్ట్రం వరదలతో అతలాకుతలమైతే పట్టించుకోకుండా తండ్రీ కొడుకులు ప్రజల ప్రాణాలు పూచిక పుల్లతో సమానం అన్నట్లు వ్యవహరిస్తున్నారు అని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వరద బాధితుల ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు.
వరద సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ కు బాత్రూంలు కడగడం తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజలు వరదలతో అల్లాడుతుంటే కేటీఆర్ బర్త్ డే పార్టీల్లో మునిగిపోయారు మున్సిపల్ శాఖ మంత్రిని ఉరేసినా తప్పు లేదు అని విమర్శించారు. హైదరాబాద్ నగరంపై కేటీఆర్ వి ఆర్భాటపు ప్రకటనలే తప్ప మరొకటి కాదని రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ నగరం పరిస్థితి మేడిపండు చందంగా మారిందన్నారు. పాలకుల కక్కుర్తి వల్లే కాలనీలు వరదల్లో మునిగిపోయాయని ఆరోపించారు.
నిజాం కాలం నాటి చెరువులను 90 శాతం మంది బీఆరెస్ నేతలు ఆక్రమించుకున్నారు. చెరువుల ఆక్రమనలతో కాలనీలు వరదల్లో మునిగిపోయాయి అని ఆరోపించారు.
కేటీఆర్ కు విలాసాలపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ కోసమే ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీఆరెస్ లో చేరారు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. సుధీర్ రెడ్డి మూసి రివర్ ఫ్రంట్ ఆథారిటికి చైర్మన్ అయ్యి.. నియోజకవర్గ ప్రజలను మూసీలో ముంచారు అని ఆయన ఎద్దేవా చేశారు.
వరదలు, వర్షాలతో 30 మంది చనిపోయినా ఎందుకు పరామర్శించేందుకు లేదని కేసీఆర్ ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రగతి భవన్ లో కుక్కకు ఉన్న విలువ ప్రజల ప్రాణాలకు లేదా? అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం చచ్చిపోయింది. అందుకే ఈ ప్రభుత్వానికి వరద నీటిలో తద్దినం పెట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిస్తున్నా అన్నారు. హైకోర్టు అక్షింతలు వేసినా కేసీఆర్ కు బుద్ధి రాలేదు అని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు.
కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక వరద సాయం కింద తెలంగాణకు వెయ్యి కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి వరద సాయం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిగారిపై ఉందన్నారు. ఇంత జరుగుతున్నా కిషన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇక్కడి పరిస్థితిని కిషన్ రెడ్డి ప్రధానికి వివరించి వెంటనే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంతో ఆయనకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎంపీలంతా కలిసి పార్లమెంటులో అమిత్ షా ను కలిసి వరద నష్టంపై నివేదిక ఇస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనాలన్నారు. వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో కదలిక రావాలి**

ఉప్పల్ లో ఎలివేటెడ్ కారిడార్ పనులను కూడా రేవంత్ రెడ్డి పరిశీలించారు. సోమవారంలోగా ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో కదలిక రావాలి లేకుంటే సోమవారం పార్లమెంటులో నితిన్ గడ్కరీకి నివేదిస్తామని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉప్పల్ లో ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యంపై అధికారులతో మాట్లాడారు. కారిడార్ పనులు వేగవంతం చేసి సమస్యను పరిష్కరించాలని ఈఈ, ఈఎన్సీ అధికారులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శాఖల మధ్య సమన్వయలోపం కారణంగానే పనుల్లో జాప్యం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఎలివేటెడ్ పనుల సాగదీతతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

**మమతా నగర్ నాలా పనుల పరిశీలన**

నాగోల్ మమతా నగర్ లో పర్యటించిన రేవంత్ రెడ్డి ఆ కాలనీలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను పరిశీలించారు. నాలా పనుల్లో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తవ్వి వదిలేసిన నాలా ప్రమాదకరంగా ఉందనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా నాలా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీలతో ఇబ్బందులు పడుతున్నామని ఎల్బీ నగర్ సాగర్ రోడ్డులోని ఓంకార్ నగర్ కాలనీవాసులు రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు.

**కొల్లాపూర్ నాయకుల చేరికలు**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆరెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన కోడేర్ మండలం బావాయిపల్లి మాజీ సర్పంచ్ వేణుగోపాల్, ఎంపీటీసీ మహేష్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు.

# భద్రాచలానికి రూ. వెయ్యి కోట్ల హామీ ఏమైంది..?





- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా బొక్కల గడ్డలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వరద బాధితులందరికీ నిత్యావసర వస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. గతేడాది భద్రాచలంలో ఏర్పడిన వరదల సందర్భంగా ఆ ప్రాంతంలో పర్యటించిన సీఎం కేసీఆర్ రూ. వెయ్యి కోట్లును ప్రకటించారని, కానీ ఏడాది గడుస్తున్నా నేటికీ పైసా ఇచ్చింది లేదని దుయ్యబట్టారు. ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తామని, పాడైపోయిన ఇళ్లను మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. మళ్లీ వర్షాకాలం వచ్చి వరదలు వచ్చినా ఆ హామీల్లో ఒకటి కూడా నేరవేర్చలేదని ఆరోపించారు. పైగా వాటన్నింటిని పక్కన పెట్టి రాబోయే ఎన్నికల్లో తమను గెలిపించాలని బిల్డింగ్లు, భవనాలు నిర్మిస్తామని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆ పార్టీ నేతలు తిరుగుతున్నారన్నారు. కానీ వారి మాటలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని, ఖచ్చితంగా రాబోయే మూడు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వచ్చి తీరుతుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చి మనమంతా కానుకగా ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అటు భద్రాచలంలో ఇటు ఖమ్మం మున్నేరుకు ఆర్ సీ సీ వాల్స్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. కాంక్రీటు వాల్ కు, మట్టిగోడలకు తేడా తెలియని ప్రజాప్రతినిధులు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారి మాటలకు కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మంత్రి పువ్వాడ, ఇతర బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి విమర్శించారు. ఎవరూ అధైర్యపడొద్దని వచ్చే వర్షాకాలం నాటికి శాశ్వతమైన పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని పేర్కొన్నారు. మరమ్మత్తులకు గురైన ఇండ్ల బాధితులకు కుటుంబానికి రూ. 25వేల చొప్పున, వరదల కారణంగా వ్యక్తులు చనిపోయిన కుటుంబాలకు రూ. పది లక్షలను ఎక్స్ గ్రేషియేగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, చావా శివరామకృష్ణ, రాంరెడ్డి చరణ్ రెడ్డి, పార్టీ నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, కొప్పెర ఉపేందర్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, మందడపు తిరుమలరావు, కొంగర జ్యోతిర్మయి, చింతమళ్ల గురుమూర్తి, నవాజ్, బీరేష్, రామకృష్ణ, తుపాకుల మధు, నాగరాజు, మధుసూధన్ రెడ్డి, బోజెడ్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ తెచ్చుకుంది.. ఆంధ్రోళ్ల చెప్పులు మోసేందుకా

- మొదటి పేజి తరువాయి

శంకుస్థాపన, వెటర్నరీ దవాఖానా ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్ రావు, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. బీజేపీ కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణకు రూపాయి ఇవ్వన్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యాడని అన్నారు. తెలంగాణ రానివొద్దని పార్లమెంట్ లో బిల్లు పాసైయ్యే వరకు అడ్డుపడిన చంద్రబాబు శిష్యుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది ఆంధ్రా నాయకుల చెప్పులు మోయడానికా అంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం సందేశం ఇవ్వదల్చుకున్నారో చెప్పాలని మంత్రి హరీశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ నాయకులను అడ్డం పెట్టుకొని తెలంగాణలో ఆంధ్రోళ్ల పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంట్ అన్నడు,
కానీ ఉత్త కరెంటు అయిందన్నారు. కాలిపోయే మోటర్లు, పెలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు, దొంగరాత్రి కరెంట్ తో రాత్రి పూట కరెంట్ పెట్టేందుకు పోయి రైతులు చనిపోయారని గుర్తు చేశారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చిన బీజేపీ మంచిదా..? మూడు గంటల కరెంట్ చాలు అంటున్న కాంగ్రెస్ మంచిదా..? మూడు పంటలు పండాలి అంటున్న సీఎం కేసీఆర్ మంచోడా ప్రజలు అలోచన చేయాలన్నారు. పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో వేగం అభివృద్ధి జరిగిందన్నారు. పింఛన్ రూ.2 వేలు, కల్యాణ లక్ష్మి, రైతు బంధు, కేసీఆర్ కిట్లు లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు అండగా నిలువాలని మంత్రి హరీష్ రావు కోరారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంజయ్..

టార్గెట్ తెలంగాణ

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం ఈ మార్పులు చేసినట్టు తెలుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన బండి సంజయ్ గతంలో ఐదు విడుతల్లో పాదయాత్రలు చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, నాగార్జునసాగర్, మునుగోడు ఉప ఎన్నికలతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లారనే పేరుంది. రాష్ట్రాధ్యక్షుడిని మార్చిన తర్వాత ఆయన వర్గం కొంత డోలాయమానంలో పడింది. ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో ఆయన వర్గంలో కొత్త జోష్ నెలకొంది. సాధారణంగా జాతీయ ప్రధాన కార్యదర్శుల సేవలను పార్టీ దేశ వ్యాప్తంగా వినియోగించుకుంటుంది. బండి సంజయ్ సేవలు తెలంగాణలోనే వినియోగించుకుటుందా..? వేరే ఏదైనా రాష్ట్రానికి బాధ్యుడిగా పంపుతుందా..? అనేది తేలాల్సి ఉంది.

## బాణసంచా గోడౌన్ లో భారీ పేలుడు.. తమిళనాడులో 8 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

టపాసుల ప్యాక్టరీలో పేలుడు సంభవించడంతో తీవ్రంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగింది. తమిళనాడులో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జులై 29న తెల్లవారుజామున తమిళనాడులోని కృష్ణగిరిలో ఉన్న బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ హోటల్? భవనం కూలిపోగా, మరో నాలుగు బిల్డింగ్స్ పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో 8 మంది మృతి చెందారు. భవనాల్లో పలువురు చిక్కుకుపోయారు. వారిని కాపాడిన సిబ్బంది తీవ్రంగా గాయపడిన వారిలో 12 మందిని హాస్పిటల్?లో జాయిన్? చేశారు. అప్పటికే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు శిథిలాల కింద చిక్కుకుని ఉన్న మరికొందరిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంతో ఆ ప్రాంతం హృదయవిదారకంగా మారింది.

## అమర్ నాథ్ యాత్రికులతో తిరిగొస్తున్న బస్సుకు ప్రమాదం.. మహారాష్ట్రలో ఆరుగురి మృతి

మహారాష్ట్రలో శనివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు బస్సులు ఢీ కొన్నాయి. దీంతో ఆరుగురు అక్కడికక్కడే చనిపోగా.. మరో 20 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఒక బస్సు అమర్ నాథ్ యాత్రికులను తిరిగి తీసుకొస్తుండగా.. రెండోది ప్రైవేట్ ట్రావెల్ బస్సు. యాత్ర విజయవంతంగా పూర్తిచేసుకున్నారు.. తెల్లారితే క్షేమంగా ఇంటికి చేరుకుంటారనగా ఈ ఘోరం జరిగింది. రాష్ట్రంలోని బుల్దానా జిల్లా మల్కాపూర్ దగ్గర్లోని నందూర్ నాకా ప్లైఓవర్ పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులను తీసుకు వస్తున్న బస్సు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయాడు.
ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 20 మందిని బుల్దానా జిల్లా ఆసుపత్రిలో చేర్పించినట్లు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ తెలిపింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ 32 మంది ప్రయాణికులకు ప్రథమ చికిత్స చేసి ఇంటికి పంపించినట్లు అధికారులు తెలిపారు. బుల్దానా జిల్లాలో ఈ నెలలో జరిగిన రెండో ఘోర ప్రమాదమిది. ఈ నెల 1న సమృద్ధి ఎక్స్ ప్రెస్ వే పైన బస్సులో మంటలు చెలరేగి 25 మంది సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. ఇదే జిల్లాలో మే 23న నాగ్ పూర్ – పూణే హైవే పైన ట్రక్కు, బస్సు ఢీ కొన్నాయి. దీంతో ఏడుగురు ప్రయాణికులు చనిపోగా మరో 13 మంది గాయాలపాలయ్యారు.ద

## సిద్ధరామయ్య సార్.. ఏదో ఒక మంత్రికి నన్ను పీఏ చేయండి

హైదరాబాద్ :కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరాశలో ఉన్నారు. తమ నియోజకవ ర్గాల్లో ఎలాంటి అభివృద్ధి పనులను చేయలేకపో తున్నామని, మంత్రులెవరూ స్పందించడం లేదని ఇటీవల 30 మంది ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామ య్యకు లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరొక సంచలన లేఖ వెలుగుచూసింది. ఎమ్మెల్యేలుగా నియోజకవర్గాల్లో ఎలాంటి పనులు చేయలేకపోతున్నానని... తనను కనీసం ఏదో ఒక మంత్రికి పీఏగానో, పీఎస్ గానో నియమించాలని సిద్ధరామయ్యకు మరో ఎమ్మెల్యే లేఖ రాశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో సిద్ధరామయ్య బయటపెట్టారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలల్లోనే ఎమ్మెల్యేలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుసుకోవాలంటూ మంత్రులను సిద్ధరామయ్య మందలించారు.

## త్వరలోనే భారత్ జోడో యాత్ర 2.0.. కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!

- మొదటి పేజి తరువాయి

విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.భారత్ జోడో యాత్ర నేషనల్ కో–ఆర్డినేషన్ కమిటీ హెడ్ దిగ్విజయ్ సింగ్.. రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. గత వారం నుంచి పలువురు పార్టీ కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు. చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని.. యాత్ర 2 ప్రారంభ తేదీ, రూట్మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఏఐసీసీ మెంబర్ ఒకరు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమై.. 2023 జనవరి 30న శ్రీనగర్తో ముగిసింది. యాత్రను ప్రారంభించడానికి ముందు అహ్మదాబాద్లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. దీంతో గాంధీ జన్మస్థలమైన పోర్బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా అగర్తలాతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది.

## రాహుల్ కు పెళ్లి చేద్దామా?

హర్యానాకు చెందిన మహిళా రైతులు గాంధీ కుటుంబాన్ని కలిసేందుకు ఢిల్లీలోని సోనియాగాంధీ నివాసానికి వచ్చారు. వీరిది సోనీపట్ జిల్లా మదీనా గ్రామం. రాహుల్ గాంధీ హర్యానాలో పర్యటించిన సమయంలో ఢిల్లీకి రావాలని ఉందని రాహుల్ కు ఈ మహిళలు చెప్పారు. దీంతో వీరిని తన నివాసానికి ఆహ్వానించారు రాహుల్. ఈ క్రమంలో వీరు ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. అనంతరం 10 జన్ పథ్ లో సోనియా నివాసానికి చేరుకున్నారు. హర్యానా మహిళలను సోనియా కుటుంబం సాదరంగా ఆహ్వానించింది. అనంతరం సోనియా, రాహుల్, ప్రియాంకలతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఓ మహిళ సోనియాతో మాట్లాడుతూ... రాహుల్ కు పెళ్లి చేద్దామా? అని అడిగారు. దీనికి సోనియా బదులిస్తూ... ఒక మంచి అమ్మాయిని మీరే చూడండి అని అన్నారు. దీంతో అక్కడున్న వారంతా నవ్వుల్లో మునిగిపోయారు.
మరోవైపు రాజీవ్ గాంధీ మరణం గురించి మహిళలు ప్రస్తావించగా... సోనియా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దీంతో ప్రియాంక స్పందిస్తూ... నాన్న మరణంతో అమ్మ బాగా కుంగిపోయారని, కొన్ని రోజులు ఆహారం, నీళ్లు ముట్టలేదని చెప్పారు. ఈ సందర్భంగా సోనియా కన్నీళ్ల పర్యంతం అయ్యారు. ఆ తర్వాత తేరుకుని మహిళలతో మాట్లాడారు. వారితో కలిసి సోనియా, ప్రియాంక డ్యాన్స్ కూడా చేశారు. దీనికి సంబంధించిన వీడియోను రాహుల్ షేర్ చేశారు.

## బీజేపీలోకి సినీ నటి జయసుధ..?

తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలోని పార్టీలు అన్నీ చేరికలపై దృష్టిపెట్టాయి. ఈ క్రమంలోనే ప్రముఖ సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిశారు. దీంతో జయసుధ బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కిషన్ రెడ్డితో చర్చించినట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా, సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయసుధ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ టికెట్ పై 2009లో సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. బీజేపీలో చేరేందుకు జయసుధ గతంలోనూ చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. ఉత్తర తెలంగాణకు చెందిన ఓ నిర్మాతతో కలిసి బీజేపీ నేతలను కలిసినట్లు సమాచారం. పార్టీ చేరికల కమిటీతో జయసుధ చర్చలు జరిపారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, అప్పట్లో జరిగిన ఈ చర్చల తర్వాత అటు బీజేపీ కానీ ఇటు జయసుధ కానీ ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. చర్చల సందర్భంగా పార్టీలో చేరే విషయంపై జయసుధ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని బీజేపీ నాయకులు గతంలో పేర్కొన్నారు. తాజాగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలవడంతో జయసుధ త్వరలోనే కాషాయ కండువా కప్పుకోనున్నారని ప్రచారం జరుగుతోంది.

# సీఎం జగన్‌లా జేబులు నింపుకోవడంపైనే మంత్రి రజిని శ్రద్ధ: ప్రత్తిపాటి

- చందాలతో ప్రజలే రోడ్లు నిర్మించుకునే పరిస్థితి తెచ్చారు: ప్రత్తిపాటి
- అధ్వానంగా తయారైన బోయపాలెం-కొండవీడు కోట రోడ్డు పరిశీలన..



**శుభ తెలంగాణ ప్రతినిధి (చిలకలూరిపేట) జూలై :** సీఎం జగన్ ఏవిధంగా జేబులు నింపుకునే వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారో అదేవిధంగా మంత్రి రజిని కూడా ఏ పనులు చేస్తే డబ్బులు వస్తాయో వాటిపైనే శ్రద్ధ పెడుతున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శనివారం యడ్లపాడు మండలం, బోయపాలెంలో ముస్లిం సోదరులందరూ మసీదు వద్దకు విచ్చేసి ప్రత్తిపాటి వచ్చిన సందర్భంగా ప్రార్ధనలు నిర్వహించి తదుపరి బోయపాలెం గ్రామంలోని చెరువులను తలపిస్తున్న రహదారులను పరిశీలించి మంత్రి రజినికి ప్రత్తిపాటి ఛాలెంజ్ విసిరారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో రహదారులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలపడానికి బోయపాలెం–కొండవీడు రహదారి మచ్చుతునక మాత్రమేనని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్ని రహదారులు ఉన్నాయో.. వాటిలో ఎన్ని అధ్వానంగా ఉన్నాయో రజినికి తెలుసా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గడప గడపకు వెళ్తునప్పుడు ఈ రహదారులు కనిపించట్లేదా అన్నారు. వైకాపా 4.5 ఏళ్ల పాలనలో ఎక్కడైనా ఒక్క రహదారినైనా వేశారేమో రజిని చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన రహదారులు నిర్మించబట్టే నాలుగేళ్లుగా వైకాపా నేతలు వాటిపై తిరగగలిగారని ప్రత్తిపాటి అన్నారు. ప్రస్తుతం రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నా.. మంత్రి రజినికి కనిపించడంలేదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. యడ్లపాడు మండలంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయిని అన్నారు. రహదారుల దుస్థితిపై ప్రజలంతా తిట్టుకుంటున్నారని... గర్భిణీలు అయితే రహదారులపైనే ప్రసవించే పరిస్థితి వచ్చిందన్నారు. ఆటోలు, పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు, ద్విచక్రవాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటున్నాయని తెలిపారు. రహదారులు మంజూరు చేయించి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చందాలు వేసుకుని ప్రజలే రహదారులకు మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారన్నారు. కొండవీడు కోటకు వెళ్లే రహదారికే మరమ్మతులు చేయలేకపోతే... ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. తెదేపా హయాంలోనే కొండవీడు కోటకు వెళ్లే అప్రోచ్ రోడ్లను రెండు లైన్లుగా మంజూరు చేశామని.. వాటిని ఎందుకు రద్దు చేశారో మంత్రి రజిని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొండవీడు కోటకు వెళ్లే రోడ్డునే వేయలేకపోతే.. కొండవీడు కోటను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని మండిపడ్డారు. ఒక్క పని కూడా చేయకుండా.. ప్రజలను మోసం చేసిన ఏకైక ప్రజాప్రతినిధిగా రజిని చరిత్రలో నిలిచిపోయారని ఎద్దేవా చేశారు. చెరువులను తలపిస్తున్న రహదారులకు, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించలేకపోయిన మంత్రి రజిని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వహ కార్యదర్శి షేక్ కరిముల్లా , యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, కందిమల్ల రఘు రామారావు , మద్దినేని సుబ్బారావు , బోయపాలెం గ్రామ అధ్యక్షులు రాజు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు.

## పెంటేల బాలాజి గారి నాయకత్వంలో జగనన్న కాలనీ పరిస్థితిపై జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్...!



**శుభ తెలంగాణ ప్రతినిధి (చిలకలూరిపేట) జూలై 30:**జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజి గారి నాయకత్వంలో జగనన్న కాలనీ పరిస్థితిపై జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.

స్థానిక చిలకలూరిపేట మండలం లోని పసుమర్రు గ్రామంలో ఈరోజు ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించు కొనుటకు ఇసుక,కంకర,ఇటుకలు,గ్రావెల్ తరలించటానికి రోడ్ సౌకర్యం సరిగా లేదని ప్రజలు చెప్పారు, స్థానిక ప్రజలు ఆ ప్రదేశంలో ఉండే సమస్యలను వివరిస్తూ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టాలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇల్లు కట్టడం ప్రారంభించుటకు ప్రజలు ఇష్టంగా లేరు అందుకు కారణం ఊరికి 2 కిలోమీటర్ల దూరంలో ఉండటం వర్షాలకు మోకాళ్ళ లోతు నీళ్ళు వచ్చి ముంపు గురి అవుతాయని బాధను వ్యక్తం చేశారు. పసుమర్రు గ్రామం పరిధిలో సుమారు 1500 ఇళ్ళు మంజూరు అయ్యాయాని వాటిలో కేవలం 10 ఇళ్ళు కూడా పూర్తి అవ్వలేదని, చాలా వరకు బేస్ మట్టం లోనే ఆగిపోయాయని అవి కూడా వర్షాలకు మట్టి అంతా కొట్టుకుపోయి ఉన్నాయని, కట్టిన ఇళ్లకు కూడా ఇసుక, సిమెంట్ ఇతర సామాగ్రి ముందు కట్టుకోండి తరువాత డబ్బులు ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఇవ్వలేదని ప్రజలు వాపోతున్నారని త్వరతగతిన లబ్ది దారులకు ఇసుక సిమెంట్ ఇనుము అందించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అచ్చుకోల అరుణ్ కుమార్, మురికిపూడి అనిల్ కుమార్, చంద్రశేఖర్ పగడాల వెంకటేశ్వర్లు, అనిల్, పేట మండల నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, యడ్లపాడు మండల కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 56వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు...!







**శుభ తెలంగాణ ప్రతినిధి (చిలకలూరిపేట )జూలై 30:**పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు కొనసాగుతున్నాయి. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్‌టీ సెంటర్‌లో రెండు అన్న క్యాంటీన్ల ద్వారా పరిశుభ్రమైన, రుచికరమైన భోజనాలు సరఫరా అందిస్తున్నారు. నిత్యం ఎంతోమంది నిరుపేదలు, యాచకులు అన్న క్యాంటీన్ల వద్ద ఆకలి తీర్చుకుంటున్నారు. 56వ రోజు రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 970 మందికి భోజన వసతి కల్పించారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందిస్తున్నారు. శనివారం రెండు అన్న క్యాంటీన్లలో జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్, తదితరులు సేవలందించారు.

## వేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



**శుభ తెలంగాణ ప్రతినిధి చిలకలూరిపేట జూలై 30:**స్థానిక చిలకలూరిపేట లోని వేద స్కూల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన చార్టులు మరియు ఉపన్యాసాల ద్వారా అవగాహన కలిగించారు. వ్యాసరచన డిబేట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గారు పెర్సి స్వరూప విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ప్రకృతి అనేది దేవుడు ఇచ్చిన వరం దానిని కాపాడుకోవటం మన కర్తవ్యం. అలాగే పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి విద్యార్థుల ఉద్దేశించి తెలుపుతూ ప్రతి సంవత్సరం జూలై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ప్రకృతి పరిరక్షణ పై అవగాహన కల్పించాలి. ప్రకృతిలో బాగాలైన భూమి, గాలి ,నీరు, అడవులు వన్య మృగాలు మరియు పక్షులు వీటన్నిటిని పరిరక్షించుకోవాలి. ప్రకృతిని పరిరక్షించకపోతే భవిష్యత్తులో సామూహికంగా నష్టము వాటిల్లుతుంది అనగా ఆహార సమస్య భూ కాలుష్యాలు ,గాలి కాలుష్యం ఖనిజాల కొరతలు ఏర్పడతాయి. కాబట్టి వాటిని నివారించడంలో మనమందరం కర్తవ్య దీక్షతో పూనుకొని పరిష్కార మార్గాలు మనమే ఆచరించాలి. అందుకుగాను పారిశ్రామిక వ్యర్థాలను లేకుండా చేయడం రసాయన ఎరువులు మితంగా వాడటం అడవులలో నరికి వేయడం అరికట్టడం రేడియోధార్మిక వ్యర్థాలు నీటిలో కలవకుండా జాగ్రత్త పడడం. భూమిపై ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేయడం మానుకోవడం అన్నిటికన్నా కాలుష్యాన్ని పెంచే వాటిని తగ్గించాలి. అనవసరంగా విద్యుత్ వాడకం వాడరాదు. గాంధీ మహాత్ముడు చెప్పినట్లు భూమి ప్రతి మనిషికి అవసరాలను తీరుస్తుంది కానీ దురాశకు కాదు అని మహాత్మా గాంధీ చెప్పినట్లు నడుచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి. వాణి భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు శ్రీలక్ష్మి ,వీరయ్య ఇతర అధ్యాపక సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన



జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజిని

**శుభ తెలంగాణ పల్నాడు బ్యూరో జూలై 30 :**ఆగస్టు 1వ తేదీన రహేజా గ్రూప్ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పోర్టు హాస్పిటల్ సమీపంలో ఈనార్బిట్ మాల్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంకు విచ్చేస్తున్న నేపథ్యంలో శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు విడదల రజిని. విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ శ్రీ వై.వి సుబ్బారెడ్డి, నగర మేయర్ హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ , విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మరియు పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## మొహర్రం వేడుకలో పాల్గొన్న: షేక్ జాన్ సైదా



**శుభ తెలంగాణ ప్రతినిధి (చిలకలూరిపేట) జులై 30:**మండలం కొండవీడు గ్రామములో శుక్రవారం రాత్రి జరిగిన మొహర్రం వేడుకలలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.పీర్ల చావడిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జాన్ సైదా పాల్గొన్నారు.అనంతరం అన్నదాన శిబిరాన్ని జాన్ సైదా ప్రారంభించి భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, కంజుల మదన్ రెడ్డి, వై ఎస్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, బుజ్జి, జిలాని, ఆశీక్, రఫీ, సుభాని ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఏరియా ఆస్పత్రి భవనాన్ని పరిశీలించిన విడదల గోపి






**శుభ తెలంగాణ పల్నాడు బ్యూరో జూలై 30:**ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో చిలకలూరిపేటలో అత్యాధునికంగా నిర్మించిన ఏరియా ఆస్పత్రి భవనాన్ని వచ్చే నెల మూడో తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన విడదల గోపి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహా ఖాన్, రాష్ట్ర ఆర్థిక సంఘ సభ్యుడు కోట నాయక్, నకిరికంటి శ్రీకాంత్ మరియు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు.

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం....!





**శుభ తెలంగాణ ప్రతినిధి (చిలకలూరిపేట )జులై 30:**పసుమర్రు గ్రామంలో కోట వెంకటేశ్వర్లుగారు అకాల మృత్యువు కు గురి అయినందువలన మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు సంతాపం తెలిపారు వారి కుటుంబానికి అండగా నిలిచి వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వార కోట వెంకటేశ్వర్లు కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమీషనర్




**శుభ తెలంగాణ పల్నాడు బ్యూరో జూలై 30:**చిలకలూరిపేట పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా గణపవరంలోని 1,2,3,4,5, వార్డులకు సంబంధించి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, నాదెండ్ల తాసిల్దార్ ఎవి.రమణ, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, గణపవరం ఈవొ అరవపల్లి శేఖర్, మాజీ సొసైటీ చైర్మన్ తోట బ్రహ్మ స్వాములు,1 వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్,5వార్డు కౌన్సిలర్ ఆదామ్ వలి, ఆయా వార్డు ఇన్చార్జులు, కన్వీనర్లు, వైసిపి నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వం తో 20వేలు ఆర్థిక సహాయం చేసిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్: షేక్ జాన్ సైదా



**శుభ తెలంగాణ పల్నాడు బ్యూరో జూలై 30:**చిలకలూరిపేట మండలం నాగభైరువారి పాలెం గ్రామములో ఇటీవల పడిన వర్షాలకు కమ్మ నాగేశ్వరరావుకు చెందిన ఇళ్ళు కూలిపోయింది. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా శనివారం నాగభైరువారిపాలెం వెళ్లి నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, నార్నే హనుమంతరావు, ఈవూరివారిపాలెం శ్రీను, శ్యామ్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ పై అనుచిత వాక్యాలు చెయ్యడం సరికాదు

- చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్.
- అపర్ణ వెంచర్ అభివృద్ధి కేవలం బి.ఆర్.ఎస్. తోనే సాధ్యం:-సంగీత రెడ్డి.
- కోట్ల రూపాయల అభివృదితో కాలనీ డెవలప్మెంట్.
- ఇతరులను అనేముందు మనం ఏమి చేసాం అనేది చూసుకోవాలి.
- కూన శ్రీశైలం గౌడ్ కి సవాల్ విసురుతున్న కాలనీ వాసులు.
- బహిరంగంగా చర్చకు సిద్ధం.....మీరు సిద్ధమా:- శ్రీశైలం యాదవ్.



**శుభ తెలంగాణ :**కొంపల్లి మున్సిపాలిటీలోని అపర్ణ వెంచర్లోని అక్కడికి కాలనీవాసులు విలేకర్ల సమావేశాని ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి స్థానిక మున్సిపాలిటీ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ సందర్శకు వచ్చిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకులూ. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్థానిక ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేస్తూ కాలనీ అభివృద్ధి జరగలేదని ఇష్టానుసారంగా మాట్లాడారని ఏమి అభివృద్ధి జరిగిందో కాలనీ ప్రజలకు తెలుసనీ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని సవాల్ విసిరారు. కేవలం సంవత్సర కాలంలో కోట్ల రూపాయల నిధులతో కాలనీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మరియు స్థానిక చెర్మన్ సహకారంతో ముందుకు పోతున్నామని వారన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ 2004 నుండి 2014 వరకు మీరు కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యే గ ఉన్నారని మరి మీరు అప్పుడు కొంపల్లి మున్సిపాలిటీకి ఏమి చేసారని ఇప్పుడు పనులు చేస్తున్న ఎమ్మెల్యే. ఎమ్మెల్సీల మీద బురద చల్లె ప్రయత్నం చేయడం సరికాదని సూచించారు. ప్రజలకు మంచి నీరు అందించడమే లక్ష్యంగా 10 కోట్ల రూపాయలతో మంచినీటి పనులు ప్రారంభించుకున్నామని వారన్నారు. ఎన్నికల సమయంలో తప్ప నువ్వు ఏ కాలనీని పరిశీలించవా సమస్యల పట్ల మీరు పాదయాత్ర చేసారా అని ముక్కుసూటిగా ప్రశ్నించారు. కోట్ల రూపాయలు వెచ్చించి కడుతున్న ఫ్లై ఓవర్ పనులు నడుస్తున్నాయి అవి మీ కంటికి కాపాడటంలేదా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో కదా అని మండిపడ్డారు. పనిచేసే నాయకుల పైన ఎన్ని అనుచితవాక్యాలు చేసి బురద చాల్లే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని రానున్నది కూడా కెసిఆర్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే అని అభివృద్ధి ప్రజలకు తెలుసని నాటి ప్రభుత్వాలలో కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు బి.అర్.ఎస్.పార్టీ ద్వారా పనులకు నోచుకుందన్నారు. ఇతర పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలే బుద్ధి చెప్తారని కొనియాడారు. ఇతరులని విమర్శించే ముందు మనం ఏమి చేశామనేది చూపించాలని సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు బి.ఆర్.ఎస్.పార్టీ సిద్ధంగా ఉందని మరి మీరు సిద్ధంగా ఉంటే సమాధానం చెప్పడానికి మేము సిద్దని ఇదే అపర్ణ వెంచర్ కు రావాలని కూన శ్రీశైలం గౌడ్ కి కాలనీ ప్రజల సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్.పార్టీ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్. మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి. సంజు యాదవ్. కాలనీ అధ్యక్షురాలు. సంగీత రెడ్డి. మరియు కాలనీవాసులు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

- సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డు ఉద్యమం..
- టీయూడబ్ల్యూజే జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు..



**శుభ తెలంగాణ :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి అన్నారు.

శనివారం జనగామ జిల్లా టి యు డబ్ల్యు జే శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ కు పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కెటాయించడంలో నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని..

గతంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచెయ్యాలని..

అలాగే జిల్లాలోని అన్ని మండలాలలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని.. జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని.. అంతే కాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని.. రాష్ట్రంలోని అన్ని కార్పొరేటు వైద్యశాలలో హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని.. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాలని..

కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి పథకాలు అమలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలోయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి యాదవ్,జిల్లా కోశాధికారి ఓరుగంటి సంతోష్ కుమార్,టెంజు జిల్లా అధ్యక్షులు కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ హింగే మాధవ రావు,సీనియర్ నాయకులు పార్నంది వెంకటస్వామి, సందేన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి,సద్దనపు భాస్కర్, ఉప్పలంచి నరేందర్, దండిగ భాస్కర్, ఏజాజ్, మంగ శంకర్, రాజు, సాగర్, శ్రీను నాయక్, సుప్రీమ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్





**శుభ తెలంగాణ ::**చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్, మార్కెట్ సెంటర్ నందు మెయిన్ కాలువలో పేరుకపోయి డ్రైనేజీలో నీరు నిలిచిపోయి ఉన్న చోట్ల షీల్ట్ పనులు జరుగుతున్నందున వీటిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు, మున్సిపల్ డిఈ.రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పరిశీలించారు.

## చెరువులకు మంచినీళ్లు సరఫరా ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్





**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోని మంచినీళ్ల చెరువులకు సాగర్ నుంచి మంచినీళ్లు రావడం జరుగుతున్నందున నీటిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు, ఈఈ ఏ.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ డిఈ రమణ, ఏఈ సిహెచ్ శ్రీనివాస్ పరిశీలించారు. పట్టణంలోని ప్రజలకు మంచినీటికి ఎటువంటి ఇబ్బంది లేదని మున్సిపల్ చైర్మన్ ప్రజలకు తెలియజేశారు.

## కరెంట్ షాక్ కొట్టిన రైతును హాస్పిటల్ కు తరలించిన స్థానిక సర్పంచ్ నవీన్ రావు

### కరెంట్ షాక్ గురైన రైతుతో మాట్లాడుతున్న స్థానిక సర్పంచ్



**శుభ తెలంగాణ :**మునిగలవీడు పంతులు తండా గ్రామానికి చెందిన కిషన్ అనే రైతు తన పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురైనాడుశ్రీరామగిర స్టేజి వద్ద కూర్చుండగా చూసి,అటుగా వస్తున్న మునిగలవీడు గ్రామ సర్పంచ్ నల్లని నవీన్ రావు, కిషన్ దగ్గరకు వచ్చి అంబులెన్స్ కు ఫోన్ చేయడం జరిగింది. అంబులెన్స్ రావడం లేట్ అవుతుందని తెలుసుకొని మహబూబాద్ ఏరియాస్పత్రికి బండిమీద పంపించడం జరిగింది. కిషన్,కి ఏం కాదని వారి కుటుంబ బంధువులకు ధైర్యం చెప్పి హాస్పటల్ వెళ్లాక డాక్టర్ తో మాట్లాడుతానని.. ధైర్యం చెప్పడం జరిగింది.

## జాతీయ మాల మహానాడు మీడియా ఇంచార్జి గా మండలి శ్రీకాంత్

### నియామక పత్రం అందించిన మండల అధ్యక్షులు ప్రశాంత్



**శుభ తెలంగాణ :**జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షుడుగా మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన మండలి శ్రీకాంత్ ను నియమించినట్లు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ శనివారం మండలకేంద్రంలో తగు నియామక పత్రాన్ని రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం ల తో కలసి అందచేశారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ... సంఘ బలోపేతం కోసం గత కొంత కాలంగా శ్రీకాంత్ పని చేస్తున్నందుకు గానునియమించినట్లు ఆయన తెలిపారు. తన సేవలను గుర్తించి నియమించినందుకు శ్రీకాంత్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,పొలిట్ బ్యూరో చైర్మన్అశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం రమేష్,మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,మండల ప్రధానకార్యదర్శి మద్దెల రమేష్,రావిరాల గ్రామ అధ్యక్షులు అరే ఐల్లయ్య,లకు కృతజ్ఞతలు తెలిపారు.

## త్యాగానికి ప్రతీకగా మొహర్రం పండగ



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో కుల మతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుంది. త్యాగాలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ,ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రంను నిర్వహిస్తారు. పీర్ల పండుగ పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నికూస్తుంది. హిందువులు హసన్, హుస్సేన్ లను ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ,నాటి వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తూ,త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారు. గంగా జమున తెహజీబ్ కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నింపుతుంది. 14 శతాబ్దం క్రితమే మానవ హక్కుల జరిగిన పవిత్ర పోరాటం మానవాళికి గొప్ప సందేశాన్ని తెలియజేస్తుంది. బస్వాపూర్ గ్రామంలోని చిన్న పెద్దలు ప్రతి ఒక్కరూ ఈ వేడుకలో పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్.



**శుభ తెలంగాణ :**తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ 6వ వార్డు కి చెందిన మున్సిపాలిటీ సిబ్బంది మంగళపెల్లి దొడ్డికాడి రాములు ప్రమాదశాత్తు బైక్ ఢీకొనగా తీవ్ర గాయాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాములును పరామర్శించి అనంతరం మంగళపెల్లి ఇరుగు రవి అనారోగ్యంతో మరణించగా రవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తొర్రూరు జడ్పీటీసీ - జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్. వారితో 6వ వార్డు %దీ=చా% పార్టీ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, మంగలపెల్లి స్వామి, పల్ల వెంకన్న, దొడ్డికాడి యాకయ్య, బందు యాకన్న బంధువులు తదితరులు ఉన్నారు.

## చేరాల ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన

ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యునివర్సిటీ




**శుభ తెలంగాణ :**ప్రముఖ జానపద గాయకుడు, రచయిత, ఆదర్శ కళా నిలయం వ్యవస్థాపకుడు చేరాల ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ వరించాంచింది. తమిళనాడు కు చెందిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యునివర్సిటీ కళా, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ శనివారం తమిళనాడు లోని హుసూర్ అందజేశారు. ఆదర్శ కళా నిలయాన్ని స్థాపించి గత 26 సంవత్సరాలుగా వేల సంఖ్యలో కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నాట్యం, జానపద నృత్య కళా కారులను ప్రోత్సహించడంతో పాటు తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు గాను ఆయనను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేశారు. ప్రకాష్ జానపద గాయకునిగా, రచయితగా, షార్ట్ ఫిలిం దర్శకునిగా సమాజానికి ఉపయోగపడే విధంగా తమ కార్యక్రమాలను రూపొందించుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఆదర్శ కళానిలయం వ్యవస్థాపకుడు చేరాల ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేయడంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అడ్వైజరీ బోర్డు ఫౌండర్ అండ్ హెడ్ కోచ్ విజయన్ అకాడమీ మాస్టర్ వి బాబు విజయన్, తమిళనాడు ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ మనోకరన్, శ్రీ శ్రీ రాజశేఖర్ స్వామీజీ, డాక్టర్ ఎస్ నారాయణ, డాక్టర్ సీఎం పంచ శేఖరయ్య, మంజు డాక్టర్ గుణవంత మంజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే లక్ష్యంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్

- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు రుణపడి ఉంటాం
- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లు మురళి
- రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**శుభ తెలంగాణ :**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలోనీ పెద్దచెరువు మత్తడి కాజ్వే ప్రక్కన వరద తాకిడి కి రోడ్డు కొట్టుక పోవడంతో రవాణాకి ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే శంకర్ నాయక్,దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి రైతుల సౌకర్యం ప్రభుత్వ లక్ష్యమని వెంటనే అధికారులను పంపించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్,కు ఎప్పటికీ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని గ్రామ ఉపసర్పంచ్ చిర్ర యాకాంతం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లు మురళి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎడతెరుపు లేకుండా కురిసిన వర్షాలకు చెరువు లోకి భారీగా వరద నీరు చేరి మత్తడి ఉధృతంగా ప్రవహించడంతో వరద తాకిడికి కాజ్వే ప్రక్కన ఉన్నటువంటి రోడ్డు కొట్టుకపోవడంతో బొందగా తయారై రవాణా సౌకర్యం కూడా ఇబ్బందిగా ఉందని మాకు ఆ రోడ్డు మరమ్మతు పని చేయించాలని కోరగానే వెంటనే స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, అధికారులను పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా పనులు నిర్వహించాలని తెలిపిన వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

# ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇండ్లు నేలమట్టమై బాధిత కుటుంబాలు సాయం కొరకు ఎదురుచూపులు

- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఇండ్లను నిర్మించాలి
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి ఇరుగు అనిల్ డిమాండ్
- ఇంటి గోడలు కూలిపోయిన దీన స్థితిలో బాధితులు
- కూలిపోయిన పైకప్పు చూపిస్తున్న బాధితుడు





**శుభ తెలంగాణ :**రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా నెల్లికుదురు మండలం వివిధ గ్రామాలలో ఇండ్లునేలమట్టమై బాధిత కుటుంబాలు సహాయం కొరకు ఎదురుచూపులు చూస్తున్నారు బంజారా గ్రామంలో నేడు ఇంటి కప్పులు గోడలు కూలిపోయిన దుస్థితి వారికి ప్రభుత్వం జీవన భుక్తి కల్పించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లేదా గృహలక్ష్మి ఇండ్లను ప్రభుత్వం తక్షణమే నిర్మించాలి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నెల్లికుదురు నరసింహులపేట చిన్న గూడూరు సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ ఇరుగు అనిల్, ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా అధికారులను కోరారు వారు మాట్లాడుతూ... రెక్క ఆడుతూనే డొక్కాడని కుటుంబాలు రోజువారి కూలి చేస్తూ జీవనం కొనసాగించే వారికి ఇల్లు గోడలు కూలిపోయి వంట సామాగ్రి బట్టలు నిత్యవసర వస్తువులు అన్నీ కూడా ధ్వంసం అయిపోయాయి బాధిత కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం సంబంధిత అధికారులు ఇలాంటి విషయాలు పునరుద్ధం కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన కోరారు.

# అక్రమంగా నల్లబెల్లం పట్టిక తరలిస్తున్న నిందితున్ని వాహనంతో పట్టుకున్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్

- నల్ల బెల్లం పటిక పట్టివేత
- రవాణా చేస్తున్న వాహనం స్వాధీనంలి
- ఎక్సైజ్ సి ఐ భాస్కరరావు



**శుభ తెలంగాణ :** అక్రమంగ కారులో రవాణా చేస్తున్న నల్ల బెల్లం పటిక ను స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తొర్రూర్ ఎక్సైజ్ సి ఐ భాస్కరరావుతెలిపారు.సి ఐ వివరాలను వెల్లడిస్తూ శుక్రవారం రాత్రి జరిపిన దాడుల్లో తొర్రూర్ ఎక్సైజ్ పరిధిలో పెద్ద వంగర మండలంలోని జాటోత్ రాజు నూతన ఎర్టిగా కారు లో అక్రమంగా గుడుంబా తయారీకి వినియోగించే 600 కిలోల నల్ల బెల్లము, 80 కిలోల పట్టికను పట్టుకున్నామని, అదేవిధంగా తండాలో గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారుఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు మాట్లాడుతూ గుడుంబా తయారుచేసిన, వినియోగించే బెల్లం పట్టిక కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడుల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ వెంకటేశ్వర్లు,సిఐ భాస్కరరావు తోపాటు ఎస్సై రవళి సిబ్బంది పాల్గొన్నారు.

# భయం వద్దు వరద బాధితులకు ఎంపీ నామా భరోసా

- భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రాంతాల్లో ఎంపీ నామ నేతృత్వంలో ఎంపీల విస్తృత పర్యటన.
- పునరావాస కేంద్రాల సందర్శన - వరద బాధితులకు పరామర్శ.
- భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి వరద పరిశీలన.
- కేసీఆర్ అండగా ఉన్నారు : ఎంపీ నామ నాగేశ్వరరావు



**శుభ తెలంగాణ :** మీతోనే మేమున్నామని, భయపడవద్దని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గోదావరి వరద బాధితులకు అభయం ఇచ్చి భరోసా కల్పించారు. శనివారం మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తో కలసి గోదావరి వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ లోను, భద్రాచలం పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బూర్గంపాడు ను చుట్టుముట్టిన గోదావరి వరద నీటిలో నడిచి వెళ్లి, వరద పరిస్థితిని అంచనా వేశారు. గ్రామస్తులు తోను, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు బూర్గంపాడు వద్ద ఉత్తరం, తూర్పు వైపు చుట్టుముట్టిన వరద నీటిలో నడిచి వెళ్లి ముంపు ప్రాంత ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించాలరు. తర్వాత మంత్రి అజయ్ కుమార్ తో కలసి భద్రాచలం కరకట్ట వద్ద వరద తీవ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సర్వం సిద్ధమై సేవలందిస్తుందని , అప్రమత్తంగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో పునరావాస కేంద్రాల్లో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు సదుపాయలుండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులను, ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారని, సీఎం ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు ప్రజలతోనే ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచు కుంటూ, ధైర్యం చెబుతు న్నారని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూత నివ్వాలి.



**శుభ తెలంగాణ :**తొర్రూరు మండలం చెర్లాపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రములోని ప్రతిష్టాత్మక మండీ ఐఐటీలో సీటు సాదించిన సందర్భంగా ఈ రోజు బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమెకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం వారి తల్లిదండ్రులను అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిమకు కొదవ లేదని, వారిని వెన్నుతట్టి ప్రోత్సాహం అందిస్తే ఆ మట్టిలో మాణిక్యాలు జాతి రత్నాలుగా ఎదుగుతారని తెలిపారు.నిరుపేద ధళిత కుటుంబానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ కష్టపడీ చదువుకొని హిమాచల్ ప్రదేశ్ లో ఐఐటీ సీటు సాదించడం చాలా అభినందనీయం అని, ఆమెకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు ఆదర్శనీయం అని,ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాగే ప్రోత్సాహం అందిస్తే మన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తులు తయారు అవుతారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మంచి ప్రతిభ కనబరిచిన నిరుపేద విద్యార్థులకు పూర్తి స్థాయిలో అన్ని రకాల ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని కోరారు.విద్యార్థులు కష్టపడి కాకుండా ఆ ఇష్టపడీ చదివితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,పప్పుశెట్టి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్



**శుభ తెలంగాణ :**
జలసాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న దయాకర్ అనే పాత నేరస్తుడిని మియాపూర్ పోలీసులు శనివారం అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుని వద్ద నుండి సుమారు ఏడు లక్షల రూపాయలు విలువ చేసే 16 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని, సంగారెడ్డి జిల్లా బానూరు కు చెందిన నిందితుడు దయాకర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మరియు పాత వాహనాల యజమానులకు, దయచేసి పాత తాళాలను వారి వాహనాలకు మార్చండి మరియు సరైన భద్రత లేకుండా వారి వాహనాలను వదిలివేయవద్దని, దయచేసి వారి వాహనాలను సరిగ్గా లాక్ చేయండి. వీలైతే వాహనాలకు డబుల్ లాక్ సిస్టమ్ ఉపయోగించండి. దయచేసి మీ వాహనాలను %జజుఎ% పర్యవేక్షణలో అధీకృత పార్కింగ్ ప్రదేశాలలో పార్క్ చేయండి.

నంద్యాల నర్సింహారెడ్డి అదనపు డీడీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాదాపూర్ మరియు శ్రీ. నర్సింహారావు, పోలీస్ కమిషనర్ మియాపూర్ డివిజన్, ప్రేమ్ కుమార్ ఎస్చ మియాపూర్, బి. కాంత రెడ్డి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, కె. మల్యార్ డిఎస్ఐ, క్రైమ్ టీమ్ మియాపూర్ పిఎస్ హెచ్సి-శ్రీకాంత్, పిసిలు ప్రేమ్ కుమార్, ప్రదీప్, సుభాష్ చంద్రబోస్, ప్రతాప్ రెడ్డి, సురేందర్, సాయి, వరుణ్, %బొజ% స్వప్న. వీరి పరిరక్షణలో అరెస్టు జరిగింది. మరియు వీరిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# క్రైస్తవులు రూ.లక్ష 100%సబ్సిడీ లోన్స్ ఆర్థిక సహాయం కొరకు అప్లై చేసుకోవాలి....



**బిషప్ దుర్గం ప్రభాకర్**
**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు...**

**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా లో బేతెస్థ ప్రార్థన మందిరం ఖాసీంపేట,4వ వార్డు సూర్యాపేట బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ అర్హులు అయినా క్రైస్తవులు , ముస్లిం, సిఖులు, జైనులు, బౌద్ధులు,పార్శికులకు రాష్టం లోని మైనారిటీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం గా సియం కేసీఆర్ బిసి లకు అందింస్తున్న తరహాలోనే మైనారిటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకానామిక్ సపోర్ట్ క్రింద ఏదైనా ఒక యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా వందశాతం సబ్సిడీ తో రూ. లక్ష ఆర్థిక సహాయం చేస్తుందని ఈ స్కీమ్ కు ఈ నేల 31 నుండి ఆగస్టు 14తేది వరకు %ఽఽష్.ంశీఎఎం.స్త్రశీజ. ఱఅ% పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవాలని, క్రైస్తవులు బి.సి-సి సర్టిఫికెట్ కలిగిన వారు, లేదా బాప్తిస్మము సర్టిఫికెట్ మరియు ఇన్కం సర్టిఫికెట్ (లేదా) రేషన్ కార్డు తో అప్లై చేసుకోవచ్చు అనీ అన్నారు.

# ఊరూరా ఘనంగా పీర్ల పండుగ




**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లాలోనీ మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఘనంగా పీర్ల పండుగ ఘనంగా జరుపుకున్నారు, పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం'. మహమ్మద్ ప్రవక్త మనుమలు అయిన ఇమామ్ హుస్సేన్,హాసన్ ల త్యాగం,పోరాట స్ఫూర్తికి చిహ్నంగా ఈ పీర్ల పండుగను జరుపుకుంటాము. ఈ సందర్భంగా కుసంగీ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ యువకులు ఉత్సాహంగా జరుపుకున్నారు యువకులు రాజకీయ నాయకులు మహిళలు గ్రామ యువకులు యువజన సంఘాలు గ్రామ ప్రజలంతా నృత్యాలతో గ్రామంలో పీర్ల పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు

# గోరిమియాకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**శుభ తెలంగాణ :**అడ్డగూడూర్ మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన మహ్మద్ గోరిమియా (57) అనారోగ్య కారణంగా మరణించారు వారి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అడ్డగూడూర్,దదర్శనాల అంజయ్య యంపిపి, పొన్నాల వెంకటేశ్వర్లు గారు పిఏసిఎస్ చైర్మన్ అడ్డగూడూర్,వారితో పాటు బాలెంల అరవింద్ బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,పయ్యావుల రమేష్,మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడు,గూడెపు నరేష్ పట్టణ అధ్యక్షుడు,పొన్నాల నవీన్ గ్రామశాఖ అధ్యక్షుడు గట్టుసింగారం,బీఆర్ఎస్ పార్టీ నాయకులు అలవాలా శంకర్,మద్ది వెంకన్న,నాగరాజు, జిల్లా వెంకటయ్య,లక్ష్మణ్,శివయ్య,వెంకన్న, యాదగిరి,చంద్రయ్య, సోమయ్య,నరేష్,పనుమటి ప్రభు, సైదులు,శ్రీను,మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతుభీమా పథకం పేద రైతులకు భరోసా

- పేదలకు అండగా రైతుభీమా పథకం : కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి
- రోడ్డుపై పడ్డ కుటుంబాలకు అండగా సీఎం కేసిఆర్....

**శుభ తెలంగాణ :**అడ్డగూడూర్ పట్టణ కేంద్రంలో ఇటీవలే అనారోగ్య కారణంగా చనిపోయిన పులిపలుపుల యాదగిరి మరణించడంతో కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం లో ప్రవేశ పెట్టిన రైతుభీమా పథకం
వలన నేడు పేద రైతులకు ఎంతో లాభం చేకూరుతుంది.అందులో బాగంగా నేడు శనివారం రోజున తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ గారి ఆదేశాల మేరకు పులిపలుపుల యాదగిరి కుటుంబానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,యంపిపి దర్శనాల అంజయ్యలు యాదగిరి కుటుంబానికి రూపాయలు 5 లక్షల పదహారు రూపాయల చెక్ ను అందజేయడం జరిగింది.అనంతరం కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,యంపిపి దర్శనాల అంజయ్యలు మాట్లాడుతూ...... సాధించి కోట్లాడుకున్న తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ అనేకమైన అద్భుతమైన పలు సంక్షేమ పథకాలను పేద ప్రజల కోసమే ప్రవేశ పెట్టి పేద ప్రజల శ్రేయస్సు కోసమే పని చేస్తున్న ప్రభుత్వం ఏదయినా ఉందంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అందుకే దేశం మొత్తం ఇలాంటి పథకాలు పేద ప్రజలకు చేరాలంటే యావత్ దేశ ప్రజలందరూ సీఎం కేసిఆర్ వెంటే నడవాలని కోరారు.ఈకార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షకార్యదర్శులు



నాగులపెల్లి దేవగిరి,గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ మండల నాయకులు పరమేష్ గూడెపు,బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్,బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల అయోధ్య, గూడెపు పరమేష్,మేకల ప్రవీణ్,బాలెంల పరుశరాములు,బాలెంల నరేంధర్,పనికెర సూర్యకుమార్,పనికెర క్రాంతి కుమార్,గూడెపు సురేష్,బాలెంల సోమయ్య, పులిపలుపుల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 139 డివిజన్ ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లాలోని నరిమెట్ల గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్ కుమారుడు రాహుల్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి జిల్లాలోని యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వచనం అందుకున్నారు.అనంతరం మల్కాజిగిరి 139 డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హరీష్ రావు, కిషోర్, శివ, వినయ్ గౌడ్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్.



**శుభ తెలంగాణ :**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయి పేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముక్కెర కనకరాజు గారి ఇల్లు కూలిపోయిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి. 5000/రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు నిరుపేద కుటుంబానికి చెందిన కనకరాజును స్థానిక నాయకులు మరియు అధికారులు స్పందించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గంగిడి శ్రీనివాసరెడ్డి. బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన శ్రీధర్. బిజెపి సీనియర్ నాయకులు కే భగవాన్ రెడ్డి. యువ నాయకులు శరత్. తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల భూదానానికి సహకరించండి...



**శుభ తెలంగాణ :**పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి వీర హనుమాన్ ఆలయంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివాలయం వెంకటేశ్వర స్వామి ఆలయం కాశి అన్నపూర్ణాదేవి ఆలయాల కొరకు ఆలయాల భూదానం కొరకు విరాళాలు ఇచ్చి సహకరించాలని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయ పూజారి తేజ స్వామి కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి వీర హనుమాన్ ఆలయంలో నూతనంగా వెంకటేశ్వర స్వామి ఆలయం శివాలయం కాశి అన్నపూర్ణాదేవి ఆలయాలను నిర్మించ తలపెట్టామని దానికి సంబంధించి భూదానం కొరకు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు శనివారం రోజు ఆలయంలో పూ పూజా కార్యక్రమాలు జరిపిన అనంతరం భక్తులను ఆలయాల భూదానం కొరకు సహకరించి స్వామివారి పాత్రకు పోపు కృపకు పాత్రులు కావాలని కోరగా బండపల్లి గ్రామానికి చెందిన నూనె సోను బై వైఫ్ ఆఫ్ బాల్ సింగ్ కుమారుడు విక్రమ్ సింగ్ 5000 రూపాయలు వడ్ల జ్ఞానేశ్వర్ కాసులాబాద్ 4200 ప్రభు శెట్టి సంతోష్ భార్య శిల్ప గ్రామం కుర్తి 2100 పట్లోళ్ల ప్రతాపరెడ్డి భార్య శోభ గ్రామం నెమ్లిగా 2100 లోక శ్రీనివాస్ స్నేహలత కుమారుడు లోకాదశి 2100 నీలకంటి ఓం ప్రకాష్ మౌనిక 5000 రూపాయలు పిట్లం 5000 రూపాయలు ఇవ్వడం జరిగిందని వారికి స్వామి వారు ఎల్లవేళలా అండగండలుగా ఉండాలని

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జలగం సేవలు అపూర్వం అభినందనీయం



- 2022 2023 లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్ర గౌడ్
- సృష్టి లో మానవ జన్మ కన్నా గొప్ప జన్మ ఏ జీవికి లేనందున మనిషిగా పుట్టి మనుషులలో కష్టాలు తీర్చడానికి వచ్చిన
- సుపరిచితుడు,సౌమ్యుడు, వినమ్రశీలి గ్రామీణ వైద్యుడు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్

**శుభ తెలంగాణ ::**మారుమూల గ్రామం మద్దిరాలలో బుచ్చయ్య , బుచ్చమ్మ పుణ్య దంపతులకు ఈశ్వర ప్రసాదంగా రామచంద్రుడు జన్మించి తను సమాజంలో అనేకమంది ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, నిరక్షరాస్యత చూసి చలించిపోయి తాను సమాజం కోసం ఏదైనా చేయాలనే తపన సంకల్పంతో రామచంద్రుడు వైద్య విద్య నేర్చుకుని అనేక పేద రోగులకు ఉచితంగా సేవలు అందించిన ప్రజా సేవకుడు రామచంద్రుడు తను తిరుమలగిరి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్ మరియు ఉచిత మందుల పంపిణీ మరియు ఈసీజీ ఎక్రే 2000 మందికి క్యాంప్ నిర్వహించి అలాగే ఉచిత ఫిజియోథెరపీ మరియు ఇంటర్ విద్యార్థినికి పేదరికం ఉన్న కారణంగా కంతి ఆపరేషన్ పర్మినెంట్ ప్రాజెక్టుగా సాయిబాబా గుడిలో వాటర్ ట్యాంకు నల్లాలు మరియు శివాలయంలో ఫ్యాన్లు మరియు మోడల్ స్కూల్లో ఫ్యాన్లు లైట్లు క్విజ్ ప్రోగ్రాములు బహుమతుల పంపిణీ మరియు గేమ్స్ కిట్టు మరియు వెంకటేశ్వర స్వామి గుడిలో గిల్స్ మరియు పనిగిరి అనాధ ఆశ్రమంలో వాటర్ ట్యాంకు నల్లాలు సింకులు మరియు వినాయకుని గుడిలో మైక్ సెట్ మరియు కార్డ్ లెస్ మౌత్ పీసులు ఆమ్లిఫైర్ వివిధ అనాధాశ్రమంలో అన్నదానాలు చెద్దర్ల పంపిణీ బట్టల పంపిణీ మరియు క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం మరియు పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ మరియు ప్రజల సౌకర్యార్థం వివిధ సెంటర్లలో సుమారు 30 సిమెంట్ బెంచీలు కూడా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా చేయించడం జరిగినది అందరికీ ఆదర్శప్రాయుడై మానవసేవే మాధవ సేవ గా భావించాడు ప్రజల మన్నన పొంది నాడు అందరికీ ఆదర్శప్రాయుడు అయ్యాడు. లైన్ రామచంద్రన్ గౌడ్ మాట్లాడుతూ నేను ఎదగడం గొప్పకాదని తనతో పాటు సమాజంలో అనేకమంది విద్య ఉపాధి రంగాలలో ఎదగాలని సంకల్పించాడు. ఆ సంకల్ప బలమే రామచంద్రునికి



ప్రజలు వైద్యో నారాయణ హరి అని కీర్తించారు అలాగే జలగం రామచంద్ర గౌడ్ గారిని లైన్స్ క్లబ్ అధ్యక్ష పదవి వరించిన నాటి నుంచి అనేక ప్రజా ప్రయోగ కార్యక్రమాలు నిర్వహించి లైన్స్ క్లబ్ కు వన్నె తెచ్చాడు.
సుమారుగా 140 కి పైగా ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించాడు. తన జీవితంలో అనేక జిల్లా ఇంటర్నేషనల్ అవార్డులను సొంతం చేసుకున్న ఘనత రామచంద్రునిది. జిల్లాస్థాయిలో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి ప్రధమ,ద్వితీయ బహుమతులు ఇచ్చి అనేక మంది ఉత్సాహకులను ప్రోత్సహించసాగాడు
మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడి రోగాలను రూపు మాపుతున్న జలగం రామచంద్ర గురించి ఎన్ని చెప్పినా తక్కువే . ఆయన చెప్పిన మాటల్లో పుట్టుక, చావు మన చేతుల్లో లేవు. కేవలం జీవితం మాత్రమే మన చేతుల్లో ఉంది. నా జీవితంలో వైద్య వృత్తి చాలా సంతృప్తిని ఇచ్చింది అనేకమంది కి స్వస్థత చేకూరినప్పుడు వారి కళ్ళల్లో సంతోషం నాకు ఈ జీవితం చాలు అనిపించేది. నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలను రోగాల నుంచి కాపాడుకోవడానికి అనేక మెగా హెల్త్ క్యాంప్స్ నిర్వహించాను. మరియు మునుముందు కూడా నిర్వహిస్తాను.

2022 2023 లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా నా బాధ్యత లను మనసా, వాచ, కర్మణా మరియు నిస్వార్థంగా పనిచేసినందుకు చాలా సంతోషాన్ని పొందినాను ఇంకా నా జీవితం పేదల కోసం పనిచేస్తానని అందరికీ నేను చేసిన సేవలో సహకరించిన మంచి మనసున్న మహారాజు లయన్ ఇమ్మడి సోమ నరసయ్య గారు ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ లైన్ కోటచలం డి ఎం హెచ్ ఓ సూర్యాపేట గారు లయన్ నర్వో త్తం రెడ్డి గారు లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు గారు ఫాస్ట్ కార్యదర్శులు ఫాస్ట్ ట్రెజరర్లు పాస్ట ఉపాధ్యక్షులు ఫాస్ట్ డైరెక్టర్లు కార్యదర్శి అయిత శ్రీనివాస్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ మరియు 68 మంది లైన్ సభ్యులు అందరికీ మరియు పాత్రికేయ మిత్రులందరికీ ధన్యవాదములు. ముఖ్యంగా మా పి ఎస్ టి లు చేసిన సేవలు అమోహం అని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను







# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును పరిశీలించిన కేంద్ర,రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు





**శుభ తెలంగాణ :**శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ను శనివారం కేంద్ర రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు ఎస్సారెస్పీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వరద గేట్లు ,విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని , ఫ్లడ్ కెనాళ్లను పరిశీలించారు.అనంతరం ఎగువ నుండి వస్తున్న వరద నీరు , ప్రాజెక్టు యొక్క ప్రస్తుత నీటిమట్టం, తదితర అంశాలపై ఎస్సారెస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ ఏబి పాండ్య,పి. రామరాజు, కే సత్యనారాయణ,ఎస్సారెస్పీ సిఈ సుధాకర్ రెడ్డి,ఎస్ఈ జి .శ్రీనివాస్, ఈఈ ఎం.చక్రపాణి, ఏఈఈ ఏం.వంశీ తదితులున్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీకి చెందిన గ్యార రామస్వామి ఇటీవలే మరణించగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ గారి సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల నాయకులు రామస్వామి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు పరామర్శలో ఉప సర్పంచ్ ఉండేటి బసవయ్య, కుమ్మరి గురవయ్య, కుమ్మరి కిరణ్, బల్లెం బిక్షం, కుమ్మరి చౌదరి, కొట్టే సురేష్ ,బల్లెం సురేష్ ,బల్లెం సుధాకర్, కాలే సుందరయ్య, మాలపోలు రవి, గోసు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# చల్లమ్మ ను పరామర్శించిన రజాక్



**శుభ తెలంగాణ** - రెడ్డిగూడెం గ్రామం లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లాని శ్రీనివాస్ రావు తల్లి చల్లమ్మ అనారోగ్యం తో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని పరామర్శించిన జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ ఎ రజాక్. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ దూగ్యల రవీందర్ రావు.గ్రామ శాఖ అధ్యక్షులు మారెల్లి యాకయ్య,ఆకుల ఉప్పలయ్య.రేసు వెంకన్న. పాలాభిందెల శ్రీనివాస్. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com